

వడ్డేపల్లి మండలం శాంతినగర్‌లో నిర్వహించిన సభలో నినదిస్తున్న ప్రజలు




కొల్లాపూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాట పాడుతున్న ఏపూరి సోమన్న



## రైతు పక్షపాతి సీఎం కేసీఆర్

■ నాగం జనార్దన్‌రెడ్డి, మాజీ మంత్రి

ఆరుసార్లు నాకు రాజకీయ జీవితం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు. సీఎం కేసీఆర్ రైతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. వారికి రైతు బంధు, రైతుబీమా, రుణమాఫీ ఇచ్చారు. కరెంట్ కష్టాలు తీరినయ్. ఎక్కడా జనరేటర్లు లేవు. ఇష్టపూర్వకంగా, ప్రేమతో మర్రి జనార్దన్ రెడ్డిని బలపరుస్తున్నా. నేను, మర్రి ఇద్దరం కలిసి నాగర్‌కర్నూల్ అభివృద్ధికి కృషి చేస్తాం.

## వాల్మీకి బోయల ఆశలు నెరవేరుతయ్..

■ కన్జ్యూమర్ ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప

అయిజ, నవంబర్ 19 : వాల్మీకి బోయల చిర కాల ఆశలు బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే నెరవేరుతాయి. వాల్మీకీ బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుంది. అలంపూర్ నియోజకవర్గంలోని వాల్మీకులు బీఆర్‌ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి.

### అలంపూర్ (శాంతినగర్) సైడ్‌లైట్స్..

- ⇨ మధ్యాహ్నం 1:45 గంటలకు సభా వేదికకు చేరిన సీఎం కేసీఆర్, ప్రజలు, పార్టీశ్రేణులకు అభివాదం.
- ⇨ 1:47 గంటలకు సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి స్వాగత ఉపన్యాసం
- ⇨ 2గంటలకు సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రారంభం
- ⇨ 2:20గంటలకు ముగింపు
- ⇨ 2:28 గంటలకు హెలికాప్టర్‌లో సీఎం కేసీఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డి కొల్లపూర్‌కు పయనం

### కొల్లాపూర్ .

- ⇨ 2:45గంటలకు సభా ప్రాంగణంలో చక్కర్లు కొట్టిన హెలికాప్టర్
- ⇨ జనం కేరింతలతో హోరెత్తిన సభా ప్రాంగణం
- ⇨ 2:47గంటలకు హెలికాప్టర్ ల్యాండ్
- ⇨ 2:56 గంటలకు మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎంపీ రాములుతో కలిసి హెలిప్యాడ్ నుంచి వేదిక మీదకు వచ్చిన సీఎం కేసీఆర్
- ⇨ 15నిమిషాల పాటు కొనసాగిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రసంగం
- ⇨ 3:03గంటలకు సీఎం కేసీఆర్ ప్రసంగం
- ⇨ 3:15గంటల సమయంలో ఇక్కడున్న ఒకాయన చేసిన ఆకృత్యాలకు మీరు ఓడించి బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించారని సీఎం నోట రాగానే జనం ఈలలతో సభా ప్రాంగణం హోరెత్తిపోయింది.
- ⇨ 3:35 గంటలకు సీఎం కేసీఆర్ ప్రసంగం ముగింపు

### కందనూలు

- ⇨ 4:11కు సభాస్థలికి చేరుకున్న సీఎం కేసీఆర్
- ⇨ 4:18కి సభా వేదికపైకి చేరిక, నాయకులు, ప్రజలకు అభివాదం
- ⇨ 4:29కి సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రారంభం
- ⇨ 4:55కు ముగింపు

### కల్వకుర్తి

- ⇨ 4: 30 కల్వకుర్తిలో జనాలతో కిక్కిరిసిన ప్రజాఆశీర్వాద సభ
- ⇨ 5:10 ఆశీర్వాద సభలో కళాకారుల ధూంధాం.
- ⇨ 5:14 హెలికాప్టర్‌లో కల్వకుర్తి సభా ప్రాంగణానికి చేరుకున్న సీఎం కేసీఆర్...
- ⇨ 5:19గంటలకు వేదిక పైకి చేరుకున్న సీఎం కేసీఆర్...
- ⇨ 5:22గంటలకు సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రారంభం
- ⇨ 5:33కు సీఎం ప్రసంగం ముగింపు..



కొల్లాపూర్‌లో..



కొల్లాపూర్‌లో..